# సారీ డియర్ (మినీకథ)

స్టాఫ్‌లో ఎవరు బుర్రొంచి సీరియస్‌గా పని చేసుకుపోతున్నారూ. ఎవరు చేయడం లేదూ అని పర్యవేక్షించడం ప్రతాప్ డ్యూటీ అతను ఆ సెక్షన్‌కు ఇన్ ఛార్జీ. ఎక్కువగా టైపిస్ట్ శాంతీ, ఎల్.డి.సి. రేఖా అతని దృష్టిలో పడుతుంటారు.

పని గురించికాదు, వారి పైట కాలిదగ్గర చీరే గాలికి ఎప్పుడెప్పుడు స్థానభ్రంశం చెందుతాయా అని-

నోట్స్ అప్రూవ్ చేస్తూ, దొంగచూపుల్తో సమీపంగా నిల్చోనున్న వారు బొడ్డుదిగువగా చీరెకట్టారు, పొత్తి కడుపు ఏమాత్రం, పొట్ట మీదెన్ని మడతలూ- అన్నీ పరీక్షగా చూసే పిచ్చి ఉంది,

కామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనిపిస్తుందనీ. తనలాగే భార్యపని చేసే ఆఫీసులో కూడా ఎవరైనా ఆమెనూ శల్య పరీక్ష చేస్తున్నారా-అతని మనసు పీకుతూ ఉంటుంది.

నా శక్తిలో లోపమేమన్నా ఉందా....అతను స్వగతంగా అనుకున్న వేళలైనా ఉన్నాయి.

స్త్రీగా ఉండీ మాతృత్వ ఛాయలు పొందకుండాను ఆమె కించిత్తువాపోయిన దాఖలాలే లేవు. అద్దంముందు మాత్రం కూర్చుని టిప్‌టాప్‌గా తయారవడంలో గంటలు దొర్లించేస్తుంది.

"ఓహో! రంభ ఊర్వసులేం పనికొస్తారు..." ఆమెను చూసి అతడు మురిసి పోతుంటాడు.

సంసార స్త్రీకి అంత షోకులెందుకూ?

పెళ్ళై రెండో సంవత్సరం కావస్తున్నా ఇంకా తాజా గులాబీలా ఉండంటే.... ఈ రోజుల్లో ఉద్యోగం చేసే ఆడవాళ్ళను ఎవరు నమ్మొచ్చారూ?

మనశ్శాంతితో సీట్లో కూర్చోలేక పోయాడు ప్రతాప్.

ప్రైవేట్ ఇన్‌స్పెక్షన్‌గా భార్యను చూడాలని స్కూటరెక్కి- ఆమె ఆఫీసు చేరుకున్నాడు అది లంచ్ అవర్ ఆఫీసంతా ఖాళీగా ఉంది.

ఆఫీసరు గదిలో సన్నగా మాటలు వినిపిస్తుంటే, చెవిరిక్కించాడు.

పాపం! మా ఆయనకు పిల్లలంటే ముద్దు ఆ పిచ్చిమొఖానికి పెళ్ళికాక ముందునుంచే మన మధ్య సంబంధం ఉన్నట్టు ఏంతెలుసు? నాకు పిల్లలంటేనే అలర్జీ. అందుకే గుట్టు చప్పుడు కాకుండా ఆపరేషన్ చేయించుకున్నాను ఇలాగే ఎవర్ గ్రీన్‌గా ఉండాలనే నా ఆశ!"

"మైఛార్మ్!"

ముచ్చట్లు సాగుతూనే ఉన్నాయి,

వినలేక వెనక్కి మళ్ళాడు,

"ఓహ్ నన్నెంత మోసగించిందీ? ఐతే సినిమాథియేటర్లలలో వాడెవడో పక్కన్న కూర్చున్నాడూ. ఓహ్ అదే పనిగా గళ్ళస్లాగు చూస్తున్నాడూ అని తెగ గుంజు కోడాలన్నీ దొంగ నాటకాలా? ఇన్నాళ్ళు నన్ను మభ్య పరిచావు కదూ. యూ చీట్! రాత్రికి చెప్తా నీ పనీ...." పళ్ళు న్మూరడంలో నాలుక ఇరుకొన్నది,

"ఊ...." బాధతో విలవిలలాడాడు.

ఆరాత్రి

"ఏమండీ చందమామను చూడండీ ఎంత ముద్దొస్తున్నాడో" బాల్కనీలో మంచొని సంగి నంగిగా మాట్లాడుతున్న భార్య వెనుక నిలబడున్నాడు తను.

"ఔనను...." కృత్రిమ నవ్వును పెదవులమీద పులుముకున్నాడు.

చందమామ పక్కన నక్షత్రం ఉంది చూశారూ, అది రోహిణీ నక్షత్రమా, తార నక్షత్రమా?

"ఒనౌనూ...."

వెనక్కి తిరిగింది నేనడిగేదేమిటో. మీ జవాబేమిటో?

"నా ఉద్దేశ్యం...." నీళ్ళు నమిలాడు.

"ఎందుకో దొంక తిరుగుడూ రండి" ముసి ముసి నవ్వుల్తో పడకగదికేసి సాగింది.

.... .... .... ....

ఆమె పడుకున్న వేళగా చూసి కసికొద్దీ గొంతు నులిమాడు.

అంతే!

ఆమె కనుగుడ్లు భయంకరంగా వెళ్ళుకొచ్చాయి.

* * *

"సార్" ప్యూను గోవిందు పిలుపుతో ఈ లోకానికి వచ్చాడు ప్రతాప్,

భాను చనిపోలేదా? తాను కలగన్నాడా?

ఆమె ఆఫీసుకెళ్ళడం. అక్కడ విన్నదంతు భాగోతం. ఆ ఉక్రోషంతో ఆమెను తుదముట్టించడం అంతా భ్రమేనా?

ప్రతాప్ తనకేసి వెర్రిగా చూస్తుంటే, అదేమీ పట్టించుకోకుండా మీమిసెస్ వచ్చారుసార్ వెయిటింగ్ రూంలో ఉన్నారూ....చెప్పి వెనుతిరిగాడు గోవిందు. ఆ ఉదయం ఆఫీసుకు వచ్చేటప్పుడు లంచ్ బహారీలో ఇద్దరూ కలిసి తీసుకున్నట్లు మాట్లాడుకున్నారు. అందుకోసం అతనికోసం చూసీ చూసీ. ఎంతకూ రాకపోయేసరికి ఆమె భర్త ఆఫీసుకు వచ్చింది.

"డామిట్" నా బలహీనతతో పోల్చుకుని అన్యాయంగా భాను శీలాన్ని శంకించాను. ఈ సంగతి ఆమెకు తెలిస్తే నన్నెలా చీదరించుకుంటుందీ? దీనికంతకూ కారణంనాలేకిబుద్ధి. పనిమీద మనసు లగ్నంకాక డెస్క్ కొంచెం ముందుకులాగి, టెబనేర్‌లోకి న్యూడ్స్ చూస్తూ ఆడస్టాఫ్‌లో న్యూడ్స్ పోలికల్ని అంచనా వేసుకొనే పనికిమాలిన మగరాస్కెల్స్ అవస్థ ఇంతేనేమో! ఎక్స్‌ట్రీమిలీ సారీ భానూ డియర్ హడవిడిగా సీట్లోంచి లేస్తూ తనను తానే నిందించుకున్నాడు ప్రతాప్

—వి.ఎం.ఎస్ స్వాతి


## రూ. 1,75,000/-విలువగల బహుమతులుగెలవండి ప్రవేశ రుసుము లేదు

మొదటి బహుమతి: రంగుల టెలివిజన్ లేదా రూ. 10,000/- రొక్కము.

| | | |
|---|---|---|
| 16 | 21 | 14 |
| 15 | 17 | 19 |
| 20 | 13 | 18 |

కన్సోలేషన్ బహుమతులు: చైన్‌లింక్ స్కీమ్ కింద సరికొత్త జపాన్ మోడల్ టూ-ఇన్-వన్ రూ. 240లకే ఈ ప్రక్క గళ్ళలో అంకెలను 12 నుండి 20లోపు వాడి నిలువుగా, అడ్డంగా, ఏ విధంగాకూడిన మొత్తం 48 వచ్చే విధంగా వుండాలి. ఒక అంకెను ఒకసారి మాత్రమే ఉపయోగించాలి. మీ ఎంట్రీలను 15 రోజులలోగ పంపండి నమూన.

| | | |
|---|---|---|
| 15 | | |
| | 16 | |
| | | 17 |

GOOD LUCK CO., (MH)

136, NEW LAYALPUR, DELHI-51